RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 365 | పేజీలు : 4 | వెల: రూ : 2 | శనివారం , 25- మే 2024

## నేను జైలు నుంచి పోటీ చేస్తే ఢిల్లీలో 70 సీట్లు మావే : అరవింద్ కేజ్రీవాల్



వాస్తవ తెలంగాణ న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకూ తాను జైల్లో ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలనూ గెలుచుకుంటుందని ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు వివరాలు వెల్లడించారు. తమ ఎమ్మెల్యేలందరినీ జైల్లో నిర్బంధించి ఎన్నికలు జరపండని కేజ్రీవాల్ కేంద్రానికి సవాల్ విసిరారు. ప్రజలు అమా-యకులని కాషాయ పాలకులు భావిస్తున్నారని అన్నారు. బీజేపీకి ఢిల్లీ ప్రజలే దీటుగా బదులిస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి జైలుపాలైనా సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించగా తాను రాజీనామా చేస్తే తదుపరి బెంగాల్‌లో మమతా బెనర్జీ, కేరళలో పినరాయి విజయన్, తమిళనాడులో ఎంకే స్టాలిన్ ఇలా విపక్ష సీఎంలను మోదీ సర్కార్ టార్గెట్ చేస్తుందని బదులిచ్చారు. విపక్ష నేతలను అరెస్ట్ చేసి ఆయా ప్రభుత్వాలను కూల్చాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. తనకు పదవీ కాంక్ష లేదని, అయితే తాను రాజీనామా చేస్తే అది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మురికివాడల్లో పనిచేసేందుకు తాను ఆదాయ పన్ను శాఖ కమిషనర్ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. అయితే ఇదంతా తమ పోరాటంలో భాగమని, ఈసారి తాను సీఎం పదవి నుంచి వైదొలగబోనని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

## ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం



### రంగంలోకి దిగిన 50 ఫైర్ ఇంజన్లు

దేశరాజధాని ఢిల్లీ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉత్తర ఢిల్లీలోని అలీపూర్ ప్రాంతంలో గల కార్నివాల్ బాంక్వెట్ హాల్ లో శుక్రవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో బాంక్వెట్ హాల్ మొత్తం అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న అగ్రిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. కనీసం 50 ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ, ప్రాణాపాయం సంభవించలేదు. బాంక్వెట్ హాల్ మాత్రం పూర్తిగా కాలి బూడిదైపోయింది. ఈ బాంక్వెట్ హాల్ అలీపూర్ లోని నరేలా రోడ్‌కి సమీపంలో ఉంటుంది. అలీపూర్ ప్రాంతంలో శుభకార్యాలకు ఈ హాల్ ప్రసిద్ధ గాంచింది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంపై సీఎస్ సమీక్ష



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘనంగా నిర్వహించబోతోంది. ఈ మేరకు సమీక్ష చేసిన సీఎస్.. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూలో.. డీజీపీ రవిగుప్తాతోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఈసీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు ఎస్ శాంతికుమారి. ఈ వేడుకలు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా.. సీఎం రేవంత్‌రెడ్డి గన్‌పార్క్ దగ్గర తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి.. ఆ తర్వాత.. పరేడ్ గ్రౌండ్‌లోని వేడుకల్లో పాల్గొంటారన్నారు. దానిలో భాగంగా.. పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాల్లో అవసరమైన బందోబస్తుతోపాటు.. పార్కింగ్ స్థలాలను కేటాయించి.. ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలన్నారు సీఎం శాంతికుమారి. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. అలాగే.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా షామియానాలతోపాటు బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులకు సూచించారు. సభా ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులతోపాటు తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలతో అలంకరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు తెలిపారు సీఎస్ శాంతికుమారి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలకు ప్లాన్ చేయాలని సాంస్కృతిక శాఖకు స్పష్టం చేశారు. అటు.. నిరంతరాయంగా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖకు సూచించారు. మొత్తంగా.. అన్ని శాఖల సమన్వయంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు సీఎస్ శాంతికుమారి.

## రేపటి నుంచి ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు



హైదరాబాద్, సికింద్రాబాద్ నగరవాసులకు దక్షిణ మధ్య రైల్వే కీలక ఆదేశాలు జారీ చేసింది. జంట నగర వాసులు ఎక్కువగా ఉపయోగించే ఎంఎంటీఎస్ రైళ్ల విషయంలో కీలక ప్రకటన చేసింది. మే 25, 26వ తేదీల్లో పలు ఎంఎంటీఎస్ రైళ్లు, నాలుగు డెమూ సర్వీసులు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు జరుగుతోన్న విషయం తెలిసిందే. దీంతో పాటు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంల నేపథ్యంలో పలు మార్గాల్లో 22 ఎంఎంటీఎస్ సర్వీసుల్ని రద్దు చేస్తున్నట్లు చీఫ్ పీఆర్వో సీహెచ్.రాకేశ్ ప్రకటించారు. అలాగే సిద్దిపేట-సికింద్రాబాద్ మధ్య సర్వీసులందించే నాలుగు డెమూ రైళ్ల రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏయే రైళ్లను రద్దు చేశారు, పూర్తి వివరాలు

## తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక అప్‌డేట్.



హైదరాబాద్ మే 24: తెలంగాణలో 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న ప్రిలిమినరీ పరీక్ష కోసం టీజీపీఎస్సీ పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. జూన్ 9వ తేదీన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో జరగనుంది. గతంలో రెండు సార్లు గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడంలో టీజీపీఎస్సీ విఫలం అయ్యింది. దీంతో ఈసారి ఎలాంటి పొరబాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. 2022లో ఇచ్చిన గ్రూప్1 నోటిఫికేషన్ రద్దు చేసిన రేవతంత్ సర్కార్.. 563 ఉద్యోగాలతో ఈ ఏడాది ఫిబ్రవరిలో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 4.03 లక్షల మంది అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ప్రశ్నపత్రాల లీకేజీ, పరీక్ష నిర్వహణలో లోపాల కారణంగా న్యాయవివాదాలు తలెత్తడంతో ప్రిలిమ్స్ రద్దయింది. ఈసారి మాత్రం ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పాటించడంలో అభ్యర్థులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ నిర్ణయించింది. 4 లక్షలకుపైగా దరఖాస్తులు రావడంతో తొలుత ఆన్‌లైన్‌లో ఈ పరీక్ష నిర్వహించాలని భావించినప్పటికీ.. ఇంత మందికి ఆన్‌లైన్‌లో నిర్వహించడం సాధ్యంకాదని టీఎస్పీయస్సీ భావించింది. సీబీఆర్‌టీ విధానంలో అయితే సెషన్ల వారీగా పరీక్షలు నిర్వహించాల్సి రావడంతో.. ఒక్కరోజులోనే పరీక్షను పూర్తి చేసేందుకు ప్రిలిమ్స్‌ను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. ఇక గ్రూప్ 1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు జూన్ 1 నుంచి వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచనుంది. ప్రిలిమ్స్ అనంతరం మెయిన్ పరీక్షలు అక్టోబరు 21న ప్రారంభంకానున్నాయి. మెయిన్ పరీక్షలు మొత్తం 7 పేపర్లకు జరుగుతాయి. ప్రిలిమినరీ పరీక్షలో జోన్లవారీగా పోస్టుల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తారు. ఆ తర్వాత రిజర్వుడ్ వర్గాలవారీగా 1:50 నిష్పత్తిలో తీసుకుంటారు. రిజర్వుడ్ వర్గాల్లో అభ్యర్థుల సంఖ్య తక్కువైతే మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రూప్ 1 అభ్యర్థులకు ముఖ్య సూచనలు జారీ చేశారు.

## బుల్లెట్ బండిలో చెలరేగిన మంటలు.



హైదరాబాద్‌లో మే 24: బుల్లెట్ బండి పేలిన ప్రమాదంలో గాయపడిన 9 మందిలో మూగ్గురు మరణించగా, 6 మంది చికిత్స తీసుకుంటున్నారు. మే12న ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మొఘల్‌పుర పోలీస్‌స్టేషన్ పరిధిలోని అస్లాం ఫంక్షన్ హాల్ దగ్గర వెళ్తున్న ఓ బుల్లెట్‌పై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బుల్లెట్ బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి మంటలు అంటుకోవడంతో స్థానికులు నీళ్లు పోసి మంటలను అదుపులోకి తెచ్చారు. అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడ ఉన్న స్థానికులు స్పందించి బైక్ మంటలార్పే ప్రయత్నం చేశారు. అయితే ఈ మంటలార్పే క్రమంలో బైక్ ఒక్కసారిగా పేలింది. దీంతో మంటలు ఆర్పుతున్న 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. కాగా, ఈ ఘటనలో చికిత్స పొందుతూ ఇప్పటికే ముగ్గురు మరణించారు. ప్రస్తుతం మరో ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస-్తున్నారు. బైక్ లో మంటలు అంటుకోవడానికి కారణాలను గుర్తిస్తున్నారు. వేసవి ఎండల కారణంగా మంటలు వ్యాపించాయా లేక ఏ ఇతర కారణాల వల్ల మంటలు చెలరేగాయన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ ను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




రామంతపూర్, మే 24( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ కాలనీలో నివాసముంటున్న రమేశ్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ చికిత్స నిమిత్తం 45 వేల రూపాయల ఎల్ ఓ సి ని ఇవ్వడం జరిగింది.వారు పేద కుటుంబం కావడంతో తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావును కోరగా వారు వెంటనే స్పందించి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుండి ఎల్ ఓ సి మంజూరు చేయించడం జరిగింది. శుక్రవారం ఎల్ఓసి పత్రాన్ని చికిత్స పొందుతున్న రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఓ పేదలకు వరమని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిరుపేదలకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. బి ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా అనేక ఆసుపత్రిలో చికిత్సలు చేయించడం జరిగిందన్నారు.

# నేడు హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



హబ్సిగూడ, మే 24( వాస్తవ తెలంగాణ ): శాఖపరమైన మర మ్మత్తుల కారణంగా ఈనెల 24 వ తేదీ శనివారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్. రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి హబ్సిగూడ ఫీడర్ ఎన్జీఆర్ఐ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో కాకతీయ నగర్, హబ్సిగూడ మెయిన్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. 11 కెవి నాచారం ఫీడర్, ఐఐసిటి సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 1 గంట నుండి 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వివరించారు. ఆ సమయంలో హరిజన బస్తీ, కాకతీయ నగర్ పార్క్, హబ్సిగూడ సీట్ నెంబర్ 1, 2 తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. 11 కె.వి సిసిఎంబి ఫీడర్, ఐఐసిటి సబ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 3. 30 నిమిషాల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఆ సమయంలో వీఎస్టీ కాలనీ, భవాని నగర్ స్ట్రీట్ నెంబర్ 1 నుండి 3 వరకు, నాచారం పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏ.ఏ. ఈ ఎన్. రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్




మౌలాలి, మే 24 ( వాస్తవ తెలంగాణ ): మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం దశల వారీగా చేపట్టి పూర్తీ కాలనీలో చేపడతామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గా రెడ్డి, శేఖర్ గౌడ్ మరియు కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో వెండి ఆభరణాల ప్రదర్శన



హబ్సిగూడ, మే 24( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో "వెండి ఆభరణాల ప్రదర్శన"నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా వెండి అభరణాలు మరియు వెండి వస్తువులను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను ముఖ్య అతిధులచే మలబార్ గోల్డ్ డైమండ్స్ మేనేజ్మెంట్ టీం మెంబెర్స్ మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు.ఈ ప్రదర్శనలో భాగంగా ప్రతి రూ.ఎ 5000 /- వెండి ఆభరణాల కొనుగోలు పై రూ.500 /- ప్రత్యేక తగ్గింపు.వెండి వస్తువుల పై ప్రత్యేకమైన ఆఫర్లను పొందగలరు, ఈ ప్రదర్శన కేవలం మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హబ్సిగూడ షోరూంలో 24 మే నుండి 02 జూన్, 2024 వరుకు నిర్వహించబడుతుంది.మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ. ఎస్ హాల్ మార్క్తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ కి సంభందించిన మూల్యమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటాని సామజిక సంస్థాగత భాధ్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారత ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరుచుకుంటూ ఇండియా, సింగపూర్, జీ.సి.సి మొదలగు దేశాలలో 350 షోరూంలతో విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని సంస్థ స్టోర్ హెడ్ మొహమ్మద్ అహమ్మెద్ సోఫీ వివరించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నా: మందముల పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, మే 24 (వాస్తవ తెలంగాణ ):ఒక్కొక్కొరిది ఒక్కో కష్టం సమస్య చిన్నదైనా పెద్దదైనా. వారికి అండగా ఉండే ప్రయత్నం చేస-్తున్నా. రేవంతన్న అండతో ప్రజల కష్టలు తీర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ మందముల పరమ-ేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్, రామంతపూర్, హబ్సిగూడ, నాచారం, చిలుకానగర్, మల్లాపూర్, నాచారం, కుషాయిగూడ ప్రాంతానికి చెందిన పలువురు బస్తీల నాయకులు, కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి ఆయనకు వినతి పత్రాలను అందజేసి తమ గోడును చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బస్తీల ప్రజలు కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళుతున్నట్లు తెలిపారు. అందుకు అధికారులు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి విచ్చేస్తామని హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఏమైనా నియోజకవర్గ సమస్యలు ఉంటే పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని సీఎం పేర్కొన్న విషయాన్ని పరమేశ్వర్ రెడ్డి మ-రోసారి గుర్తు చేశారు.

# భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సత్కరించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



నాచారం, మే 24 ( వాస్తవ తెలంగాణ ):భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను శుక్రవారం కార్పొరేటర్ తన నివాసంలో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటైన కార్యవర్గ సభ్యులు భవాని నగర్ లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వినతి పత్రాన్ని కార్పొరేటర్ కు అందజేయడం జరిగింది . భవాని నగర్ లో ఉన్న డ్రైనేజీ సమస్యను పరితగతిన పరిష్కరించి మిగిలిన అన్ని రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదన్ రెడ్డి, వై సత్యనారాయణ, సిహెచ్ కృష్ణారెడ్డి, డి ఆనంద్ కుమార్, భవాని అశోక్, రాయుడు, కే. శ్రీధర్ రెడ్డి, జవాజి శ్రీధర్ రెడ్డి, సురేందర్, వీర ప్రతాప్ రెడ్డి తదితరులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి , బారాస గ్రేటర్ నాయకులు సాయి జన శేఖర్ కూడా పాల్గొన్నారు.

# కిటకిటలాడుతున్న తిరుమల..

## స్వామివారి దర్శనానికి 3 కి.మీ బారులు తీరిన భక్తులు



అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడుతున్నాయి. కంపార్టుమెంట్లు అన్నీ భక్తులతో నిండిపోయి , మూడు కిలోమీటర్ల వరకు భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరి ఉన్నారు. వీరికి 20 గంటల్లో దర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు.క్యూలైన్లో నిలబడ్డ భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అల్పహారం, పాలు, తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న భక్తుల రద్దీ కారణంగా జూన్ 30వ తేదీ వరకు ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసినట్లు వెల్లడించారు. కాగా నిన్న స్వామివారిని 65,416 మంది భక్తులు దర్శించుకోగా 36,128 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.51 కోట్లు వచ్చిందన్నారు.

# ఎమ్మెల్యేకు శోభయాత్ర ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి మండలం పసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో జూన్ 16న జరిగే శ్రీ శ్రీ రామ శీలా శోభయాత్ర ఆహ్వాన పత్రికను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి దంపతులకు ఆయన నివాసంలో. శ్రీ జ్యోతిర్వాస్తు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారు అందించారు. గణేష్ గడ్డ గణపతి దేవాలయం నుండి పసల్వాదిలోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వరకు శోభయాత్ర జరుగుతుందని సిద్ధాంతి ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి తెలిపారు.

# సంగారెడ్డి వైద్య కళాశాలకు నిధుల కొరత.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆగస్టులో ప్రారంభం కానున్న మరో బ్యాచ్కు భవనాలు అవసరం కాగా, పనులు నిలిచిపోవడంతో భవనం అందుబాటులోకి రావడం గగనంగానే ఉంది. గత ప్రభుత్వం రూ. 142 కోట్లను మంజూరు చేసింది. ఈ క్రమంలోని రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో నిధుల కేటాయింపు నిలిచిపోయింది దీంతో కాంట్రాక్టర్లు పలనాలు నిలిపివే-స్తున్నారు. ఇలాంటి అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వచ్చే రానున్న ఆగస్టులో బ్యాచ్కు భవనాలను త్వరగా సిద్ధం చేయాలని విద్యార్థులు కూర్చున్నారు. గవర్నమెంట్ దగ్గర డబ్బులు లేకపోవడంతో పనులు చేయడం లేదని కాంట్రాక్టర్లు తప్పుకుంటున్నారు. ఎలాగైనా చేసి ఉన్నతాధికారులు ఆగస్టులో వచ్చే బ్యాచ్కి భవనాలను సిద్ధం చేయాలని ప్రజలు కోరుచున్నారు.

# సంగారెడ్డి చెరువులలో అక్రమ మట్టి తవ్వకాలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేటశివారులో కోమటి చెరువులలో అక్రమంగా మట్టి తవ్వకాలు ఎదెక్ష్యంగా కొనసాగుతున్నాయి. మట్టికి డిమాండ్ పెరిగిపోవడంతో అక్రమార్కులు చెరువులు పై దృష్టి పెట్టారు చెర-ువులలో మట్టిని తీయడంతో భార్య గోతులు ఏర్పడ్డాయి. అక్రమా-ర్కులు జెయింట్ పని విధంగా అంటే అందరు కలిసి ఒకరోజు రాత్రి పూట ఒక చెరువును అందరూ కలిసి జెసిబి లు పెట్టి రాత్రిపూట అపార్ట్మెంట్లకు ఇంటి పునాదులకు గంపగుద్దుగా మాట్లాడుకుని రాత్రి సరఫరా చేస్తున్నారు. సంగారెడ్డి లో ఇన్ని నిఘాట్ కెమెరాలు ఉన్న వ్యర్థం అంటున్నారు ప్రజలు ఇతరులు కొందరు జయంతిగా తయారై నల్ల మట్టిని ఇటుక బట్టీలకు రాత్రిపూట తవ్వకాలు చేస్తున్నారు. వీరు ఇటుక బట్టీలు దగ్గరగా ఉండటం వలన ఉదయం నాలుగు గంటల వరకు పని ముగించుకొని ఎదవిధిగా ఉంటున్నారు. ఎవరిది తెలవకుండా ఈ దందాను యధాచంగా కొనసాగుతున్నారంటే. చెర-ువులను పరిరక్షించవలసిన ఇరిగేషన్, రెవెన్యూ హెచ్ఎండిఏ అధికారులు పట్టించుకోకపోవడంతో అక్ర మార్కుల ఆటలు



కొనసాగుతున్నాయని చెప్పుకోవచ్చు. చెరువులపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో వృధాగా క్రికెట్ కిట్లు

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏడాదిగా క్రికెట్ కిట్లు వృధాగా పడి ఉన్నాయి క్రీడమైదానాలు యువకులు ఆడెందుకు గత ప్రభుత్వం ఏడాది క్రితం క్రికెట్ కిట్లను కొనుగోలు చేసింది కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటిని పంపిణీ చేయలేదు. దీంతోని కలెక్టర్ కార్యాలయంలో ఓ గదిలో క్రికెట్ కిట్లను ఉంచారు. క్రికెట్ కిట్లను గదిలో ఉంచే బదులు క్రీడా మైదానంలో విద్యార్థులకు అందజేస్తే విద్యార్థులు వేసవి సెలవులలో ప్రాక్టీసు చేసుకునేవారు. కానీ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో క్రికెట్ కిట్లు మాత్రం ఆఫీస్కే పరిమితమయ్యాయి. వీటిని క్రీడా మైదానాలకు పంపిణీ చేయాలని పలువురు కోరుచున్నారు.



# కాశీ విశ్వనాథుని దర్శించుకున్న సంగారెడ్డి అసోసియేషన్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఉత్తరప్రదేశ్ లోని కాశీ విశ్వనాథుని సన్నిధిలో శుక్రవారం దర్శించుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స-ుమారు 30 మంది న్యాయవాదులు బస్సులో కాశీ విశ్వనాథుని కి చేరుకొని, గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, అన్నపూర్ణ, విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు. కాశికి వెళ్లి పుణ్యస్నానాలు చేసి కాశీ విశ్వనాథుని దర్శించుకుంటే ఆనందంగా ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.


# అన్నదమ్ముల బంధం. జీవితాంతం తొలగిపోదు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :అన్నదమ్ములు ఒక తల్లి కడుపున పుట్టిన పుట్టకపోయినా సోదర భావంతో కష్టసుఖాల్లో తోడుగా ఉంటున్న వారంతా."తోడబుట్టిన వారితో సమానమే"అన్నదమ్ముల మధ్య మనస్పర్ధలు ఉన్న ఎవరికైనా ఆపద వస్తే అందరూ ఒకటవుతారు కష్టం నష్టం సంతోషం దుఖం, ఇలా ఏ సందర్భంలోనైనా సోదరులది ఓ ప్రత్యేక బంధం. అది కట్టలేని వరకు ఉంటుంది కుటుంబాలకు వారు చేసిన సేవలను గుర్తించడానికి నేషనల్ బ్రదర్స్ డే ను జరుపుకుంటున్నారు రక్తసంబంధం కాదు జీవితంలో సోదరుల పాత్ర పోషించే ప్రతి ఒక్కరిని గుర్తుంచుకునే రోజు ఇది మీ అన్నదమ్ముల అనుబంధం.



బ్రదర్స్ డే ఎప్పుడు మొదలైంది అంటే. మే 24 అంతర్జాతీయ అన్నదమ్ముల దినోత్సవం. 2005 నుంచి బ్రదర్స్ డే నిర్వహిస్తున్నారు. అమెరికాలోని అలభామ రాష్ట్రానికి చెందిన రచయిత సి దేనియస్ రోడ్స్ మొదటిసారి సోదరుల దినోత్సవం జరుపుకున్నారు. అప్పటినుంచి క్రమంగా అన్ని దేశాల్లో మొదలైంది రక్తం పంచుకుని పుట్టిన అన్నదమ్ములనే కాకుండా మనతో ఆత్మీయంగా ఉండే స్నేహితులను కూడా సోదరులుగా భావిస్తూ ఈరోజును అన్నదమ్ముల దినోత్సవం గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

# అరుదైన క్యాన్సర్‌ను గుర్తించిన స్టార్ హాస్పిటల్స్



జూబ్లీహిల్స్, మే 23: యాభయ్యేండ్ల ఓ మహిళ ఎండోక్రైన్ నియోప్లాసియా టైప్-2 సిండ్రోమ్‌తో దీర్ఘ కాలంగా (ఆర్థోపెడిక్ సమస్యతో) బాధపడుతున్నట్టు స్టార్ హాస్పిటల్స్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వైద్యులు గుర్తించారు. జన్యుపరంగా సంక్రమించే ఎంఈఎన్-2 సిండ్రో మ్ క్యాన్సర్ 20 లక్షల మందిలో ఒకరిని ప్రభావితం చేస్తుందని, ఈ తరహా క్యాన్సర్‌తో కుటుంబ సభ్యులకు ప్రమాదం ఉంటుందని సర్జికల్ ఆంకాలజీ డైరెక్టర్ డాక్టర్ విపిన్ గోయల్ వెల్లడించారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు కలెక్టర్ క్రాంతి

## పుల్కల్ మండలం లోని వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

వాస్తవ తెలంగాణ న్యూస్ (రిపోర్టర్ రవికుమార్): సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మండలంలోని ఇసోజిపేట. మిన్పూర్. కోడూరు. పుల్కల్. గ్రామాలలో ఉన్న సెంటర్ లను ఆమె పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. రైతులు హమాలీల సమస్యలు ఉన్నట్లు తెలిపారు. అలాగే వర్షం రావడంతో సమస్యలు విపరీతంగా పెరిగాయని రైతులు కలెక్టర్ గారికి వివరించారు .లారీలు హమాలీల సమస్యలు ఉన్నట్లు రైతులు కలెక్టర్ కి వివరించారు. అలాగే సెంటర్ యజమానులు రైతులకు ఇబ్బందులు కలిగించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని లేదా సంబంధిత అధికారులకు తెలపాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ అన్నారు. ఓ రైతు కలెక్టర్ కి తమ బాధను వివరించగా నీ బాధ ఏమిటో చెప్పమ్మా అని కలెక్టర్ అడగగా మేడం నాకు సంబంధించిన వడ్లు మొత్తం తడిసే ముద్దయ్యాయి సెంటర్ య-ుజమానులకు ఎంత బతిమిలాడినా ఈరోజు లేదా రేపు తూకం పెడతామని కాలం గడిపారు .అంతలో వర్షం కురిసి మొలకెత్తిన నా



వడ్లకు ఎవరు బాధ్యులు అంటూ ఆవేదన వ్యక్తం చేసింది .మోకాలు చూసుకుంటూ కంట పెట్టినందుకే నాకు ఈ పరిస్థితి వచ్చిందని ఆమె కలెక్టర్ గారితో బాధను పంచుకుంది అమ్మ నువ్వేమి బాధపడకు తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వమని జిల్లా కలెక్టర్ ధైర్యం చెప్పింది. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోవాలని సెంటర్ యజమానులకు మరియు అధికారులకు ఆదేశించింది. ఇలాగే ప్రవర్తిస్తే సెంటర్ యజమానులపై మరియు సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో. పుల్కల్ తాసిల్దార్. మరియు డిప్యూటీ తహసిల్దార్. ఐకెపి ఎపిఎం. సి.సి రైతులు పాల్గొన్నారు

# 13 రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తిచేసిన వెంకయ్యపల్లి జిల్లాలో టాప్

## అభినందించిన ఆర్డిఓ

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్



మండలంలోని మెదక్ జిల్లా లోనే మొదటగా ఐకెపి వరి ధాన్యం కొనుగోలు సెంటర్ మూసివేయడం జరిగింది తూప్రాన్ డివిజన్ వెంకటయపల్లి గ్రామం కు సంబంధించిన వరి పూర్తిగా తూకం చేసి రైస్ మిల్ కు తరలించారు ఐకెపి కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ సభ్యులు.కె రేఖ. వివో ఏ . లత ట్యాబ్ లో వివరాలు పూర్తి మరియు జె శ్రీలత వివో అధ్యక్షురాలును తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి సన్మానించారు. తాసిల్దార్ తూప్రాన్ తెలిపిన వివరాల ప్రకారం. మెదక్ జిల్లా లోనే మొదటగా అనగా 13 రోజుల క్రితం తేదీ.11/05/2024.నాటికి మొత్తం ధాన్యం. 3072 క్వింటాల వడ్లు కొనుగోలు చేసి.టాబ్ ఎంట్రీ చేసి. 98 రైతులకు గాను 98 మంది రైతులకు డబ్బులు . వేయించి. సెంటర్ ను మూసివేయడం చేసినందుకు ఆర్డిఓ జయ చంద్ర రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేయించినట్లు తాసిల్దార్ విజయ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రుక్మిణి, రైతులు, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి మీడియా సమావేశం

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :రైతుల అభివృద్ధికే సొసైటీ పనిచేస్తుందని మేడ్చల్ పీఏసీఎస్ ఛైర్మన్ రణదీప్ రెడ్డి అన్నారు. మేడ్చల్ ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘం లో రైతులు పండించిన వడ్లు తీసుకోవడం లేదని, రైతులు ఇచ్చిన వడ్లను తక్కువగ చూపిస్తున్నారని, వడ్లు జమ చేసుకోడానికి సంచులు ఇవ్వడం లేదని చేసిన ఆరోపణలను ఖండిస్తూ శుక్రవారం మేడ్చల్ పీఏసీఎస్ ఛైర్మన్ రణదీప్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రణదీప్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తాల్ వడ్లను, మంచి వడ్లను వేరు చేయకుండా సొసైటీకి తీసుకువస్తున్నారని దీని వల్ల సొసైటే కాకుండా రైతులు కూడా నష్ట పోతారని తెలిపారు. నాణ్యమైన వడ్లలో కొన్ని తాల్ వడ్లను ఉండడం వల్ల సొసైటీ నుండి పంపే వడ్లను రైస్ మిల్ వాల్లు తీసుకోకుండా రిటన్ పంపుతున్నారన్నారు. దయచేసి రైతులు మంచి వడ్లు, తాల్ వడ్లు వేరు చేసి మంచి వడ్లనే సొసైటీకి తీసుకువస్తే వాటిని తీసుకొని 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమచేస్తామని తెలిపారు. ఇది గమనించకుండా కొందరు తాల్ వడ్లను వేరు చేయకుండా సొసైటీకి తీసుకువస్తున్నారని, తాల్ ఉన్న వడ్లను సొసైటీ తీసుకోకపోవడంతో తాల్ గురించి తెలువని రైతులు సొసైటీ పై, తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రైతు అభివృద్దే దేశ అభివృద్ధి అని నమ్మే సొసైటీ కేంద్రాల్లో ఎలాంటి మోసాలు జరగవని చెప్పారు. తాల్ పట్టే మిషన్ సొసైటీలో ఉందని కావాల్సిన రైతులు దాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. రైతు బాగు కోరే సొసైటీల్లో ఎలాంటి మోసాలకు తావులేదన్నారు. రైతు బాగు కోరే తనపై అనవసర ఆరోపణ చేయడం తగదని మండిపడ్డారు. వడ్ల జమకు సంచులు కలెక్టర్ ఆఫీస్ నుండి రాకపోవడం వల్లే రైతులకు సరిపడ సంచులు ఇవ్వడంలేదన్నారు.

# కన్నుల పండుగల సాగుతున్న పెద్దమ్మ 2వ

## వార్షికోత్సవ వేడుకలు పాల్గొన్న ముదిరాజ్ సంఘం పెద్దలు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఘనపూర్ ,దమ్మక్కపల్లి శివారులో ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి 2వ వార్షికోత్సవ వేడుకలు ఎంతో



ఘనంగా జరుగుతున్నాయి, స్వస్తివాచనం అఖండ దీపారాధన, గణపతి హెూమం, అమ్మవారి కళ్యాణోత్సవం ,వేద బ్రాహ్మణులు దత్తు శర్మ వినయ్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహింపిస్తున్నారు అనంతరం పెద్దమ్మ తల్లి కి ఒడి బియ్యం సమ-ర్పణ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగాయి అనంతరం కళాకారులచే సంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నప్రసాద%శీ% అందజేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మొదటి సంఘం అధ్యక్షుడు పాసుల కిష్టయ్య,2వ సంఘం అధ్యక్షుడు పాసుల సత్యనారాయణ, 3వ సంఘం అధ్యక్షుడు చిల్ల వెంకటయ్య, నాయకులు పుర ప్రముఖులు నాయకులు , గ్రామ ముదిరాజ్ సంఘం పెద్దలు , రెండు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, శనివారం రోజున జరిగే బోనాల పండుగకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు



# క్రికెట్ ఆడిన బామ్మ..



## రికార్డులు బద్దలు కొట్టేసిందిగా..!

క్రికెట్‌ను ఇష్టపడని వారెవరుంటారు. పసిపిల్లల నుంచి పాతికేళ్ల కుర్రాళ్ల వరకు బ్యాటు పట్టి మురిసిపోతుంటారు. క్రికెట్ సంబురం కుర్రాళ్లు, అమ్మాయిలకేనా? అని అనుకుందేమో. లండన్‌కు చెందిన 66 ఏండ్ల సల్లీ బార్టన్పెద్ద సాహసం చేసింది. ముగ్గురు మనువరాళ్లు కలిగిన ఆమె క్రికెట్‌లో అరంగేట్రం చేసి అందర్నీ ఔరా అనిపించింది. తద్వారా అతి పెద్ద వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన మహిళగా బార్టన్ రికార్డు నెలకొల్పింది.మే నెలలో బార్టన్ గిబ్రాల్టర్ జట్టు తరఫున బార్టన్ ఎస్టోనియాతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆడింది. అప్పుడు బార్టన్ వయసు 66 ఏండ్ల 334 రోజులు. పోర్చుగల్‌కు చెందిన అక్బర్ సయ్యద్ పేరిట ఉన్న రికార్డును బద్ధలు కొట్టింది. అక్బర్ 66 ఏండ్ల 12 రోజుల వయసులో క్రికెట్‌లో అరంగేట్రం చేసి 2012లో రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.

# ఎర్ర మట్టి మాయం ప్రభుత్వ భూములు గుల్ల !

**మొరం (ఎర్ర మట్టి )మాఫియా పట్టపగలే జేసీబీతో తవ్వకాలు**
**రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్టగొడుగుల్లా**
**పట్టపగలే జేసీబితో తవ్వకాలు వెంచర్సకు లక్షల రూపాయి గండి**
**ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకలు**
**అటువైపు చూడని అధికారులు**
**అనుమతులు కొంత అక్రమాలు కొండత**
**లిజుదరుడి గుప్పి ట్లో మైనింగ్**
**అక్రమాలకు కళ్ళు మూసుకుని సహకరిస్తున్న యంత్రాంగం**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలు



యథేచ్ఛగా సాగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వుతున్న. పంట భూముల నుండి మట్టి దోపిడీ చేసి ప్రైవేటు వెంచర్లకు తరలిస్తున్నారు. గుట్ట, కుంటలు పోరంబోకులు, ప్రభుత్వ భూమిలో తవ్వకాలు జరుగుతున్న తీరుపై సంబంధిత అధికారులు, పట్టిపు లేదు ఇష్టానుసారంగా, అసైండ్ భుముల్లో తవ్వకాలు రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి తరలిస్తున్నారు. అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు చేసినా అధికారులకు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మైనింగ్,రెవెన్యూ అధికారులను గుప్పిట్లో పట్టు కున్న మైనింగ్ వ్యాపారి నిబంధనలను పాతర వేస్తూ గుట్టను గుల్ల చేస్తున్నాడు. అక్రమంగా కోట్ల విలువ చేసే మట్టిని దర్జాగా తర్లిచుకోపోతున్న మైనింగ్ అధికారులు మాత్రం కిక్కురమనకుండా చూస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకున్న పాపానపోవడం లేదు.గ్రామంలోని పెద్దగుట్ట నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్విరామంగా సాగుతున్నాయి. మట్టి తవ్వకాల్లో అనుసరిం చాల్సిన కనీస నిబంధన లను కూడా లీజుదారుడు పట్టించు కోవడం లేదు.లీజు తీసుకున్నదొక చోట.. తవ్వకాలు మరోచోట అన్నట్లుగా సర్వే నెం రియాతో సంబంధం లేకుండా తవ్వకాలు జరుపుతుండటం గమనార్హం. వాస్తవానికి రెవె-న్యూ సర్వేయర్ సర్వే నెంబర్లోని నిర్దిష్ట ప్రదేశంలోని హద్దులు నిర్ణయించిన చోటనే తవ్వకాలు జరపాలి.కానీ లీజుదారుడు ఇవేమీ పట్టించుకో కుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నాడు.రియల్



ఎస్టేట్ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. స్థలాల లేఅవుట్లు వేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనున్న ఉండటంతో కొత్త వెంచర్లు అధికంగా కనిపిస్తున్నాయి. భారీగా మట్టి అవసరం ఉండటంతో స్థానికంగా దొరికే మట్టి, గుట్టలను కుంటలను ప్రభుత్వ భూముల్లో భారీ తవ్వకాలు జరుగుతున్నరూ. మొరం (ఎర్ర మట్టి )మాఫియా పట్టపగలే జేసీబీతో తవ్వకాలు పెద్ద పెద్ద గుట్టలను గుళ్ల చేస్తున్నారు.అడ్డగోలుగా ఎర్ర మట్టి యథేచ్ఛగా అసైండ్ భూముల్లో నూతన వెంచర్లకు రాత్రిపగలు తేడాలేకుండా ట్రాక్టర్లతో, పెద్ద పెద్ద టీపర్లతో, మురం దందా జోరుగా సాగుతోంది. యథేచ్ఛగా రాత్రిపగలు తేడాలేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. భూములను, పెద్ద పెద్ద గుట్టలను గుళ్ల చేస్తున్నారు.జేసీబీలతో తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లలో పల్లెలోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలించకుంటున్నారు. ఈ తవ్వకాల వలన భారీ గోతులు ఏర్పడి తాగునీటి కోసం వచ్చే మూగజీవాలు అందులోపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటలు అనేకం ఉన్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా టిప్పర్లు నడువాడంతో రోడ్డు లన్ని గుంతలా మాయంగా మారుతున్నాయి. ప్రభుత్వ భూములను సైతం వదలకుండా కొందరు అధికారులతో కల్సి అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నారు. ఇంతజ రుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు చేసినా, వీడియోలు, ఫోటోలు తీసిమారి అధికారులకు పంపిన పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి అయినా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తెలుసుకొని అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న వాళ్లపై వాళ్ళకి అండగా ఉన్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

# అంగవైకల్యానికి చేయూత

వాస్తవ తెలంగాణ /శంకరంపేట్ :బ్రహ్మ సమాజ్ హైదరాబాద్ వారి సహకారంతో సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖాజాపూర్ గ్రామం, చిన్న శంకరంపేట్ మండలం లోని ఇద్దరు నిరుపేదలయినా కర్రే పోచాయ, సిద్దిరాములు కీ వీల్ చేయిర్ పంపిణి చేసిన సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు ధనావత్ శివ, డీలర్ స్వామి , సాయి గౌడ్, సురేష్ గ్రామ యువకులు పాల్గొన్నారు. వీల్ చేయిర్ అందించిన దాతలకు కర్రే పోచయ మరియు సిద్దారములు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ నిరుపేదలకు ఎల్లపుడు సహాయం అందిస్తున్న బ్రహ్మ సమాజ్ బృందానికి సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు మరియు స్వామి ధన్యవాదాలు తెలియజేశారు మీ సేవలు వివిధ గ్రామాలలో చేరుకోవాలని కోరుకుంటున్నాము అని ఈ సంధర్భంగా



తెలియజేశారు.

# ముఖ్యమంత్రిని కలిసిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి చరణ్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ: ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని కలిసిన తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రాంరెడ్డి రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని కలిసి కొన్ని విషయాలు చర్చించడం జరిగినది. రేవంత్ రెడ్డి గారి స్పందించి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటుంది కాంగ్రెస్ పార్టీ గాని నేను గాని ప్రజలకు న్యాయం చేయడమే మన లక్ష్యం మీ దగ్గరకు ఏ ఆపదని వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కానీ నాయకులని వదులుకోవద్దు మీకు అండగా నేనుంటాను మీరు ఏ విషయంలోనైనా ముందుకెళ్లండి కార్యకర్తలకు అండగా ఉండండి అని మన ముఖ్యమంత్రివర్యులురేవంత్ రెడ్డి రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి గారికి

# నకిలీ విత్తనాలు పలు రకాల అంశాలపై రైతులకు సలహాలు సూచనలు

కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఈరోజు కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాలు మరియు ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని కోక్య తండా, చేగొమ్మ మరియు సంధ్య తండా గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా ఇంటింటికి తిరిగి విత్తనాలు అమ్మినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలను కచ్చితంగా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద నుండి మాత్రమే తీసుకోవాలని, విత్తనాల బిల్లుపై రైతు పూర్తి పేరు, వారు కొనుగోలు చేసిన విత్తనం, కంపెనీ, వెరైటీ , లాట్ నెంబరు, గడువు తేదీ మొదలైన అంశాలను సరిచూసుకోవాలని తెలియజేశారు. ఈ బిల్లులను మరియు ఖాళీ విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. రైతులు



తొందరపడి ప్రత్తి గింజలను విత్తకూడదని , కనీస వర్షపాతం 60 మిల్లీమీటర్లు ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని సూచించారు. అదేవిధంగా మట్టినమూన పరీక్ష యొక్క ప్రాముఖ్యత, జీవన ఎర-వులు ఉపయోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి లోతు దుక్కులు మొదలగు అంశాలపై రైతులకు వివరించారు. గంగ బండ తండా, కిష్టాపురం, లోక్య తండా, పోచారం, జుజ్జులరావు పేట, మల్లాయి గూడెం, లాల్ సింగ్ తండా, భగత్ వీడు, మంగల్ తండా గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమావేశం

# ఆర్మూర్ లో తెరుచుకున్న జీవన్ రెడ్డి మాల్

ఆర్మూర్ మే 24 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ స్థలంలో లీజుపై నిర్మించిన జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ శుక్రవారం రీ ఓపెన్ అయింది. ఆర్మూర్ లోని జీవన్ రెడ్డి మాల్ ను ఈనెల 16వ తేదీన హైదరాబాద్ కు చెందిన ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆర్టీసీ పోలీసుల, సివిల్ పోలీసుల పర్యవేక్షణలో సీజ్ చేసిన విషయం తెలిసిందే. విష్ణుజిత్ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ లిమిటెడ్ పేరు మీద లీజుకు తీసుకున్న ఆశన్న గారి రజిత రెడ్డి హైకోర్టును ఆశ్రయించి ఆర్టీసీ అధికారులు వేసిన సీజ్ పై ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణ కేంద్రంలోని జీవన్ రెడ్డి మాల్ ను ఆర్మూర్ ఆర్టీసీ అధికారులు రీ ఓపెన్ చేశారు. జీవన్ రెడ్డి మాల్ రీఓపెన్ కావడంతో జీవన్ రెడ్డి మద్దతుదారులు, శ్రేయోభిలాషులు, అనుచరులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. గత వారం రోజులుగా జీవన్ రెడ్డి మాల్ మూసివేతతో మాల్ లోని దుకాణాలు మొత్తం మూతపడడంతో మాల్ పరిసరాలు నిర్మానుష్యంగా మారాయి. శుక్రవారం మాల్ రీ ఓపెన్ కావడంతో జీవన్ మాల్ చుట్టూర పరిసరాల్లో జనంతో సందడి వాతావరణం





# రాగల 24 గంటల్లో తుఫాను.. దానికి 'రేమాల్'గా నామకరణం : విశాఖ వాతావరణ శాఖ



అమరావతి : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి డాక్టర్ సునంద్ వెల్లడించారు. రాగల 24 గంటల్లో తుఫాను గా అనంతరం తీవ్ర తుఫానుగా మారే అవకాశముందని హెచ్చరించారు. తుఫానుకు 'రేమాల్' గా నామకరణం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.తుఫాను ఈశాన్య దిశగా కదిలి బంగ్లాదేశ్ తీరంలో 27 అర్ధరాత్రి దాటాక తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఒడిస్సా, బంగాల్, బంగ్లాదేశ్‌పై తుఫాను ప్రభావం ఉంటుందని చెప్పారు. మత్స్యకారులు ఎవరూ కూడా మధ్య బంగాళాఖాతంలోకి చేపల వేటకు వెళ్లరాదని సూచించారు.తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉండదని వివరించారు. అయితే అత్యధిక ఉష్ణోగ్రతలు యథావిధిగా కొనసాగుతాయని అన్నారు. నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించాయని పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని ఆయన తెలిపారు.

# తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు యూఏఈ గోల్డెన్ వీసా

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ కు అరుదైన గౌరవం దక్కింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) నుంచి గోల్డెన్ వీసా అందుకున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటూ సూపర్ స్టార్ సంతోషం వ్యక్తం చేశారు. యూఏఈ గోల్డెన్ వీసా పొందడం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా యూఏఈ ప్రభుత్వానికి రజనీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, సాహిత్యం, కల్చర్, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేటర్లు.. ఇలా వివిధ రంగాలకు చెందిన వారికి 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఈ వీసా పొందిన వారు ఎలాంటి ఆంక్షలు లేకుండా యూఏఈలో దీర్ఘకాలికంగా నివసించే వీలు ఉంటుంది. 2019 నుంచి ఈ గోల్డెన్ వీసాలు మంజూరు చేయడం మొదలైంది. ఈ వీసాలకు 10 సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది. ఆ తర్వాత అవే రెన్యువల్ అవుతాయి. ఈ వీసాతో యూఏఈ పౌరులుగా ప్రభుత్వం కల్పించే అన్ని ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే వంద శాతం ఓనర్‌షిప్‌తో ఆ దేశంలో వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు.ఇక యూఏఈ ప్రభుత్వం జారీ చేసే ఈ గోల్డెన్ వీసాను భారత్ నుంచి సినీ ప్రముఖుల్లో మొదటగా షారుఖ్‌ఖాన్ అందుకున్నాడు. ఆ తర్వాత బాలీవుడ్ నటులు సంజయ్ దత్, సునీల్



శెట్టి, మౌనీ రాయ్, ఫరా ఖాన్, బోనీ కపూర్ ఫ్యామిలీ , నేహా కక్కర్, సింగర్ సోనూ నిగమ్ ఈ వీసాను పొందారు. ఈ వీసాను అందుకున్న తొలి తమిళ కథానాయికగా త్రిష రికార్డుకెక్కింది. ఆమె తర్వాత అమలాపాల్ ఈ వీసాను పొందింది. మలయాళ ఇండస్ట్రీ విషయానికొస్తే మోహన్ లాల్, మమ్ముట్టి, టోవినో థామస్, దుల్కర్ సల్మాన్ ఈ గోల్డెన్ వీసాను అందుకున్నారు. ఇక టాలీవుడ్ సినీ ప్రముఖుల్లో ఈ వీసా అందుకున్న మొదటి వ్యక్తిగా ఉపాసన నిలిచారు. ఆ తర్వాత అల్లు అర్జున్‌కు కూడా ఈ వీసా వరించింది. ఇక టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, ఆమె భర్త షోయెబ్ మాలిక్ కూడా యూఏఈ ప్రభుత్వం నుంచి గోల్డెన్ వీసా అందుకున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు రైతులకు అమలు చేయాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ: వ్యవసాయ కూలీలకు రాష్ట్ర. కేంద్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానం అమలు చేయాలి.యర్రా శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు వ్యవసాయ కూలీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఉపాధి హామీ చట్టమును పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధి పనులు సంవత్సరానికి ₹200 రోజులు కల్పించాలని రెండు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ను కేటాయించాలని రోజుకు 600 చొప్పున కూలి వేతన ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 రూపా-యలు ఇస్తానన్న వాగ్దానం



అమలు చేయాలని నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐదు లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు కూసుమంచి మండలం బోరేను గుట్ట తండా. భగవాన్ తండా. హీరా మాల్ తండా తదితర ప్రాంతాల్లో ఉపాధి పనుల దగ్గరికి వెళ్లి వాళ్ల సమస్యలు సర్వే చేయడం జరిగింది వారికి పెండింగ్ వేతనాలు ఉన్నాయని మంచినీటి సౌకర్యం కల్పించాలని వేసవి అలవెన్స్ ఇవ్వాలని పనిముట్లు సౌకర్యం కల్పించాలని సర్వేలో వివిధ అంశాలు వెల్లడైనాయి వెంటనే ప్రభుత్వం దగ్గర ఖమ్మం జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది పనిచేస్తున్నారని వారి కనీస సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఉపాధి సమస్యలపై వ్యవసాయ కూలీల సమస్యలపై జూన్ నెల ఆరో తేదీన కూసుమంచి మండల ఎమ్మార్వో కార్యాల వద్ద ధర్నా కార్యక్రమం ఉందని జూన్ 10వ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం ఉందని వీటిలో వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని యర్రా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి విద్యా వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని వ్యవసాయ కార్మికులకు కూలి బంధు పథకాన్ని ప్రకటించాలని కూలి బీమా సౌకర్యం కల్పించాలని. ఎండల వేసవికాలంలో అనేకమంది వడదెబ్బతో మరణించారని ఉపాధి పనుల వద్ద ప్రమాద కరమైన విషపురుగులు కరుస్తున్నాయని వాటి ద్వారా ప్రాణాలు కోల్పోతున్నారని వారికి ప్రభుత్వం ఎక్సిగేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కూసుమంచి మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్. అధ్యక్షులు చిట్టూరి వెంకటేశ్వర్లు. హరిలాల్. జివ్వాజి శీను. వెంకట్ నారాయణ. అరుణ .విజయ లక్ష్మి . శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028